# వలస దేవర


జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూ

నో! ఓన్నా! సుడన్నా! ఈ వల్లోల్లంతా పోతావుండారన్నా! మల్లా వల్లె ఇడిసిపోతావుండారన్నా! ఈ మాద్దిరి అందరూ వల్లె ఇడిసిపోతే ఎట్టన్నా! మల్లా వల్లె ఏఁవన్నా అయిపోతే జవాబ్దారీ ఎవురన్నా! 'పిల్లోల్లను పోవద్దంండ్రా' అంటే పోర పోరా జబాన్నా అంటా ఎగతాలి జేసినారు. 'పెద్దోల్లను పోవద్దన్నా' అంటే పొకంటే తాగే దానికి నీల్లొద్దంట్రా అంటా నగినారు. నా మాట సెవికి ఏనుకోకండా తమాన వడినారు.

నువయినా జెప్పన్నా ఇం టారేమో సూతాం!

ఏందీ సెప్పవూ? అవులే నువ్వూ ఓ వల్లోనివే గాదూ? నువెట్ట సెవతావులే?

నీ మాట ఇననిదేలా అంటా వుండావా! ఈ తెలివి లేని గొర్రి జనాలు నాయట్టా పెద్దోల్ల మాటలూ నాయట్టా వుంగునూరు జబాన్నల మాటలూ బుద్ది మాటలూ ఇనరన్నా. వాండ్లకెప్పుడూ ఆకలీ, సేనూ, మడీ, దప్పీ ఇట్టాటియే తప్ప, నీతి, మంచీ, ఓగూ, ఇట్టాంటి వాంట్లేతో వనిలే. అందికే ఎంత తెలివితో జెప్పినా జనాలు సెవికి ఏనుకోరు. మల్లా పోరా పోరా వుంగనూర్ అంటా ఎగ తాళి వట్టిస్తారు. నువయినా నక్రంగ ఇంటివో నరిపాయ. లేకంటే మల్లా ఉండాది నీ కత!



అవు, అన్నా నీకు వుంగునూరు జబాన్న్న కత దెల్సునా? సెవతా! సెవతా! వుంగనూరికో జబాన్న ఒచినాడంట. ఊరికి దిగదాల్నుండే బచ్చన కొండకెల్లా జూసినాడంట. ఊరోల్లను వది మందినీ పిలవ నంపించినాడంట. "ఈ బచ్చన కొండ ఊరికి అడ్డం వట్టి సెరువు జేస్తా ఉండాదీ దీన్నెత్తకపొయ్యి అడివిలో పారేస్తే మంచి అయితింది" అని సెపినాడంట. అంత పెద్ద కొండని ఎట్టగప్పా ఎత్తేదీ అనుకుంటా జనాలు ఎర్రిముగా లేస్కొని చూసినారంట. "అడివిలో వాన వడతా ఉంటే కిట్టన్న ఆవులు ఎనుములు గొర్రిలు గొల్లలూ నానిపోకండా ఉండేదానికి గోవర్తనం ఎత్తి గొడుగు వట్టిండ్లా, అదే మాద్దిరి నేనా కొండ నెత్తకపోయ్యి అడివిలో ఏసొస్తా" అని సెపినాడంట.

ఊరికి మేలయితింది గదా అనేసి మన వుంగనూరోల్లంతా పాలికింతా అని యేనుకోని జబాన్నను బాగా మేపినారంట. నుమనుమారుగా బలిసినంక వాయిన ఓ దినం వల్లోల్లను బచ్చన కొండకాడికి తోడకపోయినాడంట. జనాల్నే ఓపారి ఎగమల్లుకొని జూసినాడంట. ఆపాట్నే ఒంగుండిపోయి ఆ కొండనెత్తినా నడ్డీపున బెట్టండి ఎత్తకపొయ్యి దూరంగా ఏస్తాననేసినాడంట నూడన్నా వాయినా వుంగనూరు జబాన్నంటే.

అంతకూ వలన దేవరకి పాకూడనిదేలా అని గాదూ నువు అడిగిండేది? దాని మాటే మరిసిపొయ్యి వుంగనూరు జబాన్న్న కతసెవతా ఉండా.

అన్నా! ఎదురుంగా, అద్దో అడ. కనవడిస్తావుండ్లా దేవలం? అదే మా వల్లె గంగమ్మ గుడి! పా, అడ కూనున్నంక సెవతా.

ఇదో ఈడ కూనుండబడు. ఆ బండమింద నే కూనుంటా. ఇంగ నూడు. అద్దో, ఆ దేవలంలోగా నూడు. అమ్మోరి మాద్దిరి ఇంతింత పెద్ద ఎండి కండ్లూ, వచ్చంగా వూసిండే వనువూ, నూరీని మాద్దిరి గుండ్రాతంగా తీరిసిండే కుంకం కాపడిస్తా ఉండ్లా? అదే గంగమ్మ!

మెడకాయిదంకా బూవిలో వూడిసి పెట్టిండేది యాల్నో దెల్సునా? ఈ గంగమ్మ ఒల్లు ఎంగిలయిపోలా? అందికే ఒల్లునంతా వూడిసిపెట్టి ముకం మాత్రం ఇడిసి పెట్టినారు.

నూడు, ఆ ముకం నాకెల్లా ఎట్లా కోవంగా మూస్తా ఉండాదో! ఈ గంగికి నామింద ఎబ్బుడూ కోవవే. నేనేవైనా అన్నీ అని నా కెల్లా అదే మాద్దిరి జూసేది.


ఆ గంగమ్మెవురు?

నా గుండెకాయ! నా పేనం! నా కండ్లు! నా నూవు!

నా బతుకూ నా సావూ - అన్నీ ఆ గంగమ్మే. అది నా కోసవే వుట్టినాది.

వుట్టిండేది నా కోసవే అయినా అదెబ్బుడూ నా కెల్లా అద్దో, అదే మాద్దిరి కోపంగానే నూసేటిది. ఆ కోవంలోనే శానా నల్లదనం ఉండాది. శాంతం ఉండాది. బెమ ఉండాది. ఏవి లాబం? మనును బయటేసే తెంవు లేకపాయ.

ఇదేందిరా! ఈ నాయాలు గుల్లో గంగమ్మని నూయిచ్చి నా పానం, నా పెవంచికం అంటా ఉండాడనా యేంది నా కెల్లా అదో మాదిరి నూస్తాండావు? ఏవంట? అది నా కోసవే వుట్టిండేదని సెవతా ఉంటే పిచ్చోనికెల్లా నూసే నూవు నూస్తావుండావు, ఏవి కత? నువు గూడా నాకు పిచ్చి వట్టినాదనే అంటావా యేవి? ఏదీ ఓపారి అని నూడు.



రమేష్...! నువ్వు మీ ఆవిడతో కలిసి బట్టలు ఉతుకుతావని విన్నాను నిజమేనా...?"

"నిజమేరా...! పాపం ఆవిడ కూడా నేను రొట్టెలు తయారు చేసేటప్పుడు సహాయం చేస్తుంది.."

– గుత్తుల శ్రీనివాసరావు, దొంతికుర్రు

అనవూ? నువనకంటే నేనే అంటా. నీకు పిచ్చి. మీ నాయినకు పిచ్చి. మీ తాతకు పిచ్చి. ఆ మాటకొస్తే మీ కుటుంబరం అంతా పిచ్చినాయాండ్లే. పోండ్రా! పోయి ఎట్లోబడి సావండ్రా!

పావూ? అయితే నాకు పిచ్చి వట్టిండ్లేదని ఒప్పుకుండేస్తా ఉండావా! అదీ, దావలోకి అట్లా ఎగబడి రావాల!

ఏందీ అడగతా ఉండావూ? వలనదేవరకి పాకూడనిదేలా? అంటా ఉండావా! సెవతా! ఓపారి నా గంగ ముకంలోకి జూసి శాంతపడినంక సెవతా. గలాట జెయ్యకండా మంచి పిల్లోని మాదిరి ఇనాల.

ఇదో, ఈ గంగమ్మని మాయక్క నాకోసవే కనింది.

గంగమ్మని కనిండేది నా కోసవే అంటా ఉంటే మల్లా ఓ మాదిరి నూసే వని వట్టినావు? అంతకూ నమ్మకంటే మాయక్కనే అడుగు పో. ఆయమ్మ యాడుండాదంటావా? మంచిదైతే సారగంలో ఉంటాది! నాకు తెల్లకండా పావం జేసింటే నరకంలో ఉంటాది. పోయి, అడిగేసి రా, పో!

అక్క శానా మంచిదిలే. సారగం లోనే ఉంటాది. ఆయమ్మ ఎంత మంచిది గాకంటే అమ్మా అయ్యా పోయినంక నన్ను కొడుకు మాద్దిరి సాకుతాది! ఆకలికి అంతా అమ్మా అంటారంట. నే మాత్రం అక్కా అనే అన్నా. పిలస్తానే యెంకన్న మాద్దిరి వలికేటిది.

ఆయమ్మ తీర్తవాడతానే, వక్కలో వుండే ఆడబిడ్డని నూఊఊఊఊఊఊయిచ్చి నీ కోసరవే కంటినారే అప్పోడా అనింది.

ఆ బిడ్డెవురు?

గంగమ్మ! నా గంగమ్మ! ఇద్దో ఈ గంగమ్మే!

ఓ దినం మడికోతలికి పోయి ఇంటికి మల్లతా ఉండాది మా అక్క.




డాక్టర్...! మీ దగ్గరకు పేషెంట్స్ తీసుకొచ్చిన వాళ్ళకి కమిషన్ ఇస్తారా?"

"ఇస్తాను... పేషెంట్ ఎక్కడ...?"

"అయితే నాకు ఉచితంగా వైద్యం చేయండి. నేనే పేషెంట్ని"

యెంత వున్నెం జేసుకునిందో పైనుండేవోడు యెంచుకుంటానే వుంటాడు.

సారగానికి పోను సాలినంత వున్నెం అయ్యింది. ఇంగపోయి తోడకరామని నాగేందుర్డు సావిని అంపిచ్చినాడు దేవుడు.

అప్పుటికి మాయక్క ఇంటికి మల్లుకుంటా వుండాది. నాగేందుర్డు ఒచినాడు ఆయమ్మను దేవునికాడికంపిచ్చినాడు.

నాకు అన్నమేసే బింగారట్టా అక్కని తోడుకొని పోయినాడు నాగేందుర్డు.

ఆయమ్మ అట్టా బోతానే ఇంగోయమ్మిని జేసుకుండేసినాడు మా మావ.

మారుతల్లి అయినా గంగమ్మని బాగనే నూనుకుండేటిది.

నన్నిడిసిపెడితే పాయ. నా గంగమ్మని బాగా నూనుకుంటావుండాది. సాలు.

నే కాపడిస్తే సాలు ఆయమ్మకు ఇద్దో, ఇంత పొడుగ్గా పొడునుకుని ఒచ్చేటిది. బుద్ధి కుదురుకునిందా ఇంత నంగటి నా ముకాన ఏసేటిది. నే తింటే యేవి తినకంటే యేవి? నా గంగమ్మని బిడ్డ మాద్దిరే నూనుకుంటా వుండాది.

నూస్తా నూస్తా వుండంగానే గంగమ్మ పెండ్లికి ఎదిగిపోయినాది. ఉబ్బుడాయమ్మి నూసే దానికెట్టుండాదినీ?

బంగారు కరిగిపిచ్చి పోసినట్టుగ ఆ వచవచ్చని రంగూ -

నందమావ మాదిరి మొకం -

చెక్కులు సాలకొచ్చే ఇంతింత కండ్లూ -

నూదంటుకుండే రాయి మాదిరి ఆ నూవులూ -

నెమిలి మాద్దిరి కులకతాన్నట్టుండే ఆ నడకా -

ఓయమ్మ! గంగమ్మొస్తా వుండాదంటే సాలు వల్లో కుర్రనాయాండ్లందరికీ ఒగిటే బుగులైపోతా వుండేది. ఆయమ్మి ఒస్తాంటే నా గుండికాయిలు అద్దిరిపోతా వుండేటియి.

అద్దో, అల్లంత దూరంలో ఆయమ్మి కావడిస్తే సాలు జతగాండ్లంతా 'నీ పెండ్లాం ఒస్తాండాది నూడొరే" అంటా కుశాలగా తమాన వట్టిస్తా ఉండేటోల్లు. నేగూడా ఆ పాట్నే రెచ్చిపోయ్యి 'రాయే నా సిలకా - రాయే నా రానీ - రాయే నా ముద్దుల పెండ్లామా' అంటా యెనకంబడే పోతా వుండేటోన్ని.

అబ్బుడంతా గంగమ్మ ఇదో ఈ గంగమ్మ మాద్దిరే కోవంగా జూసేటిది.

అదో పెద్ద తమానలే.

ఇట్టాటి తమానలన్నీ మా మావ పెండ్లానికి వట్టేటియి కాదు. ఆయమ్మకు నేనంటే సరిపోయేదిగాదు. నన్నెట్టంటే అట్ల మాట్లాడేస్తా వుండేటిది.

సింతమానంత మొనగోన్నినే ఉంటావుండంగానే మా మావా, వాయివ పెండ్లామా సేరి నా గంగమ్మకి

యేరే సంబంధాలు నూసే వని వట్టినారు. వోల్లు సంబంధాలు తారాడతా వుంటే నాకు కడుపే కాలిపాయ. నా కడుపుకెల్లా నూసేదానికి మాయక్క లేనిదాన్నింటే వాల్ల ఆట్లు వాల్లకు సాగినాయి.

ఇంతలోకే దండులో కొలువుండాదని ఓ సంబంధం ఒప్పుకుండేసినారు. కలిసినాడు. వకీరన్నకాడ చిలుం వుండాది. అకు వుండాది. ఆ రెండూ కలిపి దమ్ము కొట్టే

నులువుండాది. ఇంకేంగావాల? ఆ దమ్ము పెరకత వుంటే ఉంటాది నూడూ ... మాయక్క సారగానికి పోయిండే దావ కాపడిస్తాది. కానీ ఆ సారగం మాత్రం కానరాదు.

ఇద్దో, ఈ గంగమ్మని జేసిండే దేవుడే తులిసమ్మనీ చేసినాడు గంజాయినీ చేసినాడు.

తులిసమ్మే గంగమ్మ అయినాది. నాకు దమ్ము తప్పో నిచ్చి ఇంకేదీ జిక్కలా.

తులిసమ్మట్లా నా గంగమ్మని నాగ్గాకండా జేస్తాండారు.

నా గంగమ్మకి పెండ్లి జేస్తావుండారు.

వందిలేసినారు. పలగ్గొట్టినారు. ఇంగ బొట్టుకట్టాల నంగా పోతి. అబ్బుటికే దమ్ముకొడితి ఇంగా సరాయి కూడా నిండాకూ తాగేస్తి. వందిలికెల్లాపోతి. పెండ్లికొడు కుని ఈడిసిఈడిసి కొట్టాలని పోతి. వాని సేతిలో బొట్టు బిల్ల పెరుక్కొని గంగమ్మకి కట్టాని పోతి. గంగమ్మని నా పెండ్లాం జేసుకోవాలనే పోతి. పోతానే మాఁవ గమనిచ్చు కుండేసినాడు. పెండ్లానికి సెపినాడు. ఇద్దురూ ఇంగో ఇద్దురిని తోడుకొనొచినారు. నన్నీడ్చుకపోయినారు. ఇంట్లో యేసి బీగం ఏసినారు. ఐపాయ. నా గంగమ్మ నాగ్గా కండా పాయ. నా పానం నాగ్గాకండా పాయ. ఏఁవి జేతు!

ఈ మాదిరి, నా గంగమ్మ నాగ్గాకండా పోయినాది.

నాగ్గాకండా పోయినా నా గంగమ్మ నల్లంగుంటే సాలు నాకు నెమ్మది.

పెండ్లిజేస్కుండే మొగోనికి ముందుగాల మొగోడిత నంగావాల. మల్లదండులో కొలువూ. నీల్లుండే బాయీ, బాయి కింద మడీ - ఇట్టాటియన్నీ నూడాల. ఆ మొగోడితనం లేకండా పోయ్యినంక పెండ్లానికి - దండులో కొలువూ బాయికింద మడీ ఉండీ ఒగిటే లేకా ఒగిటే.

పెండ్లి అయినంక నెలతాలి ఒచ్చి తోడుకొని పోతాన నేసి పోయిన ఆ నాయాలింతదంకా వత్తాలేదు.

బంగారట్టా నా గంగమ్మ బతుకు బుగ్గిజేసిపోయిన ఆ నాయాల్ని తారాడేదానికి మాఁవ అయిన దుడ్లన్నీ కరుసుబెట్టుకుండాడు. దొరగ్గోడదని పోయిన వాన్ని వట్టుకుండేదానికి ఎవురినింటయితింది?

అంత ఒగ లేని యెదవకి పెండ్లేల?

ఆ నాకొడుకు నా గంగమ్మని నాకుగాకండా చేసేదానికే ఒచినాడు. చేసినాడు. పోయినాడు. నా కడుపు రగిలిచ్చి పోయినాడు. నా గంగమ్మ పానానికి సుకం లేకండాజేసి పోయినాడు.

సాఁవి ముకం మింద రాసిండేది సెరవను ఎవు ర్నింటీ గూడా కాదు. నన్ను జేసుకుండెయ్యమంటి. గంగమ్మ ఇనలా. మాఁవ అడుక్కుండాడు. వాయినా పెండ్లాం అడుక్కునింది. గంగమ్మ గొమ్మునిండిపో యింది.

"ఆడదన్నంక ఒకే మనువు. ఒకే మొగుడు. మా ఇంటాయిన నన్నిట్లా ఇడిసిపెట్టినాడు. నన్నిట్లా దిక్కులే కుండా బతుక్కోమన్నాడు. నాకింతే రాసిపెట్టిండేది" అంటా ఏడిసినాది.

బతికేటోల్లందురూ దిక్కు తెలవనోల్లు అయితేనేఁవి? దిక్కు లేనోల్లు గాదు. అందరికీ దిక్కు దేవుడుండాడు.

ఇద్దో, ఈ గంగమ్మకీ ఆ సాఁవికీ ఆ మాద్దిరి కుదిరి నాది. అందికే గంగమ్మ ఎబ్బుడు జూసినా రాఁవన్న దేవలంకాడనే కూనుండిపోయ్యేది. గోడంతా. రాఁవన్నకు చెప్పుకుండేది. ఏడుసుకుండేది.




శేర్: డ్రయివర్ ఈ రోడ్డుచాలా భయంక రంగా ఉంది. నాకు చాలా భయం వేస్తోంది.

డ్రయివర్: భయమెందుకు శేర్‌జీ...! నేనెలా కళ్లు మూసుకున్నానో మీరు కూడా అలా మూసుకోండి.

గుత్తుల శ్రీనివాసరావు
దొంతికుర్రు

నా గంగమ్మకి సాఁవి అంటే బత్తీ గురీ శానా వుండిన దాన్నింటీ సాఁవిగ్గూడా గంగమ్మంటే బెమ. పిలస్తానే వలికేటోడు. అనుకుంటే సాలు ఆయమ్మ ఒల్లులోకొచ్చివ డి, అడిగిందిస్తా ఉండేటోడు.

అదో అట్టా నా గంగమ్మ మా ఊరి గంగమ్మైపాయ!

గంగమ్మ సెగినం జెప్పాల, బాయిల్ని నీల్లు వడాల!

గంగమ్మ మంత్రపిచ్చి నీల్లు తాపిచ్చాల, పిల్లోల్ల కమ్మోరు తొలగాల!

గంగమ్మ కుంకం బెట్టాల, పెద్దోల్ల రోగాలు కుదురుకో వాల!

గంగమ్మ ఒల్లులోకి సాఁవి రావాల, జనాలుస ల్లంగుండాల!

దినానికో సాఁవికి బాగం పట్టిచ్చి ఒక్కపొద్దుండి పొయ్యేది గంగమ్మ! ఒక్కోసారి ఆకిలికి తాలుకోలేక నిలబడుకుండింది నిలబడుకున్నిట్లే తెలివితప్పి పడి పోతా ఉండేది.

జనాలు, ఆయమ్మి ఒల్లులోగా దేవుడొచ్చెనంటా పూజ లు జేసేటోల్లు టెంకాయిలు కొట్టేటోల్లు, మొక్కుకుండేటో ల్లు.

అందురూ దాన్నిదేవత జేసి దాని పేనాలకి సుకం లేకండా జేసినారు. దాని బతుక్కో నంబరం లేకండా జేసినారు. 'నంబరమంతా జనాలిదే. ఆ జనాల అగసా ట్లన్నీ నా గంగమ్మ మోస్తా వుండేది.

అదే దాని మొగుడు దాన్నేలుకోనింటే దానికిన్ని అగసాట్లేడియి?

దాన్నినూస్తే సాలు నా కడుపు కాలిపోతావుండేటిది. దాన్నట్టా నూడలేకా నూడకండా ఉండలేకా ఇంకా శానా తాగేదీ దమ్ముకొట్టేదీ నేరిస్తి. గెడ్డం మాసినా గుడ్డలు సినిగిపోయినా ఒల్లూపై తెలకండా పొయ్యేది. ఎప్పుడూ దాని బతుకిట్టా నాశినం అయిపొయ్యిందాన్నించీ ఒగిటే యెనసంగుండేది. ఆ యెనసంతోనే సుమారుపాటి పిచ్చోన్నయిపోతి.

అప్పటికే నాకు పుంగునూరు జబాన్న అన్న పేరు వడినాది.

నేను పుంగునూరు జబాన్న మాదిరి ఈ జనాలకేఁవి మోసం జేసిన?

అయినా నన్నట్లాగే అనేది నేరిసినారు.

పుంగునూరు జబాన్న వంగమాలినోడూ - తిండికి మల్లినోడూ -

ఆ మాటకొస్తే ఆ యెంగన్నే పుంగునూరు పెద్దజబాన్ నన్న!

నడీ మద్ధిలో వాయినేంజేసినాడని అట్లా ఇసిత్రక పోయి నూడగాకు!

అదీ సెపతా? బొక్క తెరకండా ఇనాల!

ఇదీ నాటి సంగతిగాదు.

ఈ సంగద్దెలిసినోల్లు ముగ్గురేముగ్గురు. గంగమ్మ, సూరీడూ, నేనూ! గంగమ్మ లేకండానే పాయ! సూరీనికి మాటేరాకండా పాయ! నా మాటకు మతింపు లేకనే పాయ!

అప్పటికి నాలుగైదేండ్ల మట్టి వానసుక్క రాలక- మళ్ళన్నీనోర్లు తెరిసె!

బాయిలన్నీ దప్పితట్టుకుండేది కాక ఎండిపాయ!

సేన్ల కత సెప్పాల్నా?

మడకలు మూల్న ముడుక్కుండాయి!

పల్లోల్లకు తిండి గింజలు సాలకొస్తాండాయి!

గొడ్డూ గోదా గడ్డికి అల్లాడతాండాయి!

తాగే నీల్లకే తారాడుకుండే వనైపాయ!

కరుకు జినాల కత నూడను కరువొచ్చి వడినాదని సెపినా డయివేరు. అన్నం జేసుకుండేదీ - దాన్నెత్తక పొయ్యి తెలతెల్లా తేలిపోయే మబ్బులికి సూపేదీ - పోయి మాడాలకు నీల్లియ్యమని జెవ్వంద్రయ్యా అంకా అడుక్కుండేదీ - ఎంతజేసినా వాన రాలా!

పిలకాయిలంతా కూడుకొని కప్పదేవర జేసినారు.

'వోనల్లు కురవాల వోనదేవుడా వరిమల్లు వండాల వోనదేవుడా మాయమ్మ వండాల వోనదేవుడా మా పొట్ట నిండాల వోన దేవుడా' అని పాడుకుంటా కప్పను మెరవణి దీసినారు. కడవలకొందికీ నీల్లుపోసి కప్పను నానిపినారు.

అయినా వానరాలా!

గంగమ్మ మా వల్లె మొగదాల్నుండే గూడెపోల్లకు వరనయితిందంటలే. గంగమ్మంటే నా గంగమ్మను కుండేవొరే, వాన్నీల్లు పోస్తావుండ్లా, ఆ గంగమ్మ!

బోనాలు వండినారు. ఆ ఉడుకన్నం మింద బెల్లం పొడి చల్లినారు. మల్లి ఒగ దున్నపోతును తొడకొనొచ్చినా రు. దాని ముకానికి వసుబ్బూసినారు. ఇంత పొడుగ్గా కుంకం తీరిసినారు. దాని ఎదురుంగా గంగమ్మ కత సెపినారు.

అయినోల్లకే అన్నేయంజేస్తావంటనే తప్పుడు ముండ కెనా, రాయే నియవ్వ అంటా మొదలెత్తుకోని తాగే నీల్ల కోసరం పాడుపాడు కూతలన్నీ కూసినారు.

తెల్లవారు జాంకాడ దున్నపోతు తలకాయి తెగేసినా రు. ఆ తల యెత్తకపోయి ముష్టారమ్మ ముంగడేసి, "ఇరుపాచ్చమ్మ తల్లీ వలుకు - వాన మాట నల్లంగా వలుకు తల్లే" అంటా అడుక్కుండారు. ముష్టారమ్మ నల్లంగజూసె. దున్నపోతు తలకాయి ముక్కులెగ పీలి సె.

ఆ పాట్నే వానొస్తాదంటారే అంటా నిండాకూ తాగినా రు, రేటాల దరుకా ఎగిర్నారు. వండగ నంబరంగ జేసుకుండేసినారు.

అయినా నీటి బొట్టురాలిందిలే!

మల్ల వద్దైదు రోలు పానిచ్చి వలన దేవర జేసినారు. వలన దేవరంటే నీకు తెలవదుగాదూ, సెవతా!

ఎన్నాల్లకూ వోన రాకంటే వల్లోల్లంతా పాలికింత ఏనుకొని బాగ ఆ బలిసిండే పొట్టేల్ను దెచ్చి వల్లె నడీ మద్దె కట్టేస్తారు. జనాలంతా వల్లె ఇడిసిపెట్టి తోపులకె ల్లానో బావులకెల్లానో పోతారు.

[మిగతా 31వ పేజీలో]

